సిద్ధూ నా తొలి శత్రువు

- ఆయన వల్లే 'సంకీర్ణం' కూలింది: కుమారస్వామి
- పాలన చేతకాకే నిందలు: సిద్దరామయ్య

బెంగళూరు, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): కర్ణాటకలోని సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడానికి 'మీరంటే మీరే' కారణమంటూ కాంగ్రెస్, జేడీఎస్‌ల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ఆ ఇరుపార్టీల ఎమ్మెల్యేలు 17 మంది రాజీనామా చేయడంతో 14 నెలలకే సంకీర్ణ పాలన ముగిసిన విషయం తెలిసిందే. దీనిపై నెల రోజులుగా మౌనంగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి తాజాగా ఓ న్యూస్ పోర్టల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కాంగ్రెస్ సీనియర్ నేత సిద్దరామయ్యపై విరుచుకుపడ్డారు. ఆయనే తన తొలి శత్రువు అని స్పష్టం చేశారు. సంకీర్ణ ప్రభుత్వం కూలేందుకు సిద్దరామయ్యే కారకుడని రెండు రోజుల క్రితం దేవెగౌడ విరుచుకుపడిన తీరులోనే కుమారస్వామి కూడా ధ్వజమెత్తారు. తాను సీఎం కావడం తొలి నుంచి సిద్దరామయ్యకు ఇష్టం లేదని, సంకీర్ణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసి.. ఎమ్మెల్యేలను రెచ్చగొట్టేలా వ్యవహరించారని ఆ ఇంటర్వ్యూలో కుమారస్వామి ఆక్రోశం వెళ్లగక్కారు. సంకీర్ణ ప్రభుత్వం కొనసాగాలని కాంగ్రెస్ అధిష్ఠానానికి ఆసక్తి ఉన్నా, సిద్దరామయ్య రోజూ ఆ ప్రభుత్వాన్ని ఎలా కూల్చాలనే కుట్రలు పన్నేవారని ఆరోపించారు. దీనిపై సిద్దరామయ్య కూడా ఘాటుగా స్పందించారు. కుమారస్వామికి పాలన చేతకాకే ప్రభుత్వం కుప్పకూలిందని చెప్పారు. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోడానికే కుమారస్వామి ఇతరులపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కుమారస్వామి తనను శత్రువుగానే చూశారని, అదే ప్రభుత్వ పతనానికి కారణమైందని వివరించారు.

మంత్రులకు నేడు శాఖల ఖరారు

- ఉపముఖ్యమంత్రి పదవి గురించి తెలియదు
- అధిష్ఠానం ఆ ప్రస్తావనేమీ చేయలేదు: యడ్డి

బెంగళూరు, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): కర్ణాటకలో ఉపముఖ్యమంత్రిని ఏర్పాటు చేసే అంశం తనకు తెలియదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యడియూరప్ప చెప్పారు. ఆదివారం అరుణ్ జైట్లీ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు ఢిల్లీ వెళ్లిన ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని నాయకులెవరూ ఉపముఖ్యమంత్రి నియామకం గురించి ప్రస్తావన తేలేదన్నారు. కేబినెట్‌లో 17 మంది మంత్రులు ఉన్నారని, వారికి సోమవారం శాఖలు ఖరారు చేస్తామని చెప్పారు. జాబితాను తొలుత రాజ్‌భవన్‌కు పంపుతామని, గవర్నర్ ఆమోదించిన వెంటనే జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. మంత్రులకు శాఖలు ప్రకటించాక జిల్లా ఇన్‌చార్జులను కేటాయిస్తామన్నారు. రెండో విడత కేబినెట్ విస్తరణపై ఇంకా ఎటువంటి ప్రస్తావన లేదన్నారు. కాగా, కేబినెట్‌ను విస్తరించి ఐదు రోజులైనా మంత్రులకు శాఖలు కేటాయించకపోవడాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత సిద్దరామయ్య తప్పుబట్టారు.

తెలంగాణకు అన్యాయం

నేషనల్ ఫెలోషిప్‌ల్లో భారీ కోత.. రాష్ట్ర వర్సిటీల విద్యార్థులకు మొండిచెయ్యి

- ఓబీసీ ఫెలోషిప్‌లు తెలంగాణకు 28
- అసోంకు 70.. తమిళనాడుకు 85
- ఓయూ విద్యార్థుల నిరసన.. 30న మహా ధర్నా

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఓబీసీ నేషనల్ ఫెలోషిప్‌లు అసోంలో 70 మందికి ఇచ్చారు. ప్రఖ్యాత యూనివర్సిటీలున్న తెలంగాణలో ఆ సంఖ్య కేవలం 28! ఉస్మానియా యూనివర్సిటీలో 3000మందికి పైగా పరిశోధన విద్యార్థులున్నారు. కానీ, యూజీసీ బుధవారం విడుదల చేసిన నాలుగు రకాల ఫెలోషిప్‌ల్లో ఏ++ గ్రేడ్ కలిగిన ఈ యూనివర్సిటీకి వచ్చినవి కేవలం 31 మాత్రమే! యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) 2017-18 సంవత్సరానికి ప్రకటించిన పలు నేషనల్ ఫెలోషిప్‌ల్లో తెలంగాణకు చెందిన పరిశోధన విద్యార్థులకు జరిగిన అన్యాయమిది. వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా పరిశోధన విద్యార్థులకు గతంతో పోలిస్తే తీవ్ర నిరాశే ఎదురైంది. వర్సిటీ.. యూజీసీ నుంచి ఏ++గ్రేడ్ పొందినా ఎలాంటి ప్రయోజనం లేకుండాపోయింది. ఫెలోషిప్‌ల్లో యూజీసీ మొండిచెయ్యి చూపడంపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అన్ని యూనివర్సిటీలకు చెందిన పరిశోధక విద్యార్థులు సమావేశమై ఈనెల 30న ఉస్మానియా వర్సిటీలో మహా ధర్నా నిర్వహించేందుకు నిర్ణయించారు. 2017-18 విద్యా సంవత్సరానికి యూజీసీ దేశంలోని పలు యూనివర్సిటీలకు చెందిన పరిశోధన విద్యార్థులకు నాలుగు రకాల ఫెలోషిప్‌లు ప్రకటించింది. యూజీసీ విడుదల చేసే ఫెలోషిప్ తమ పరిశోధనలకు మరింత ఊతమిస్తుందని తెలంగాణలోని వేలాదిమంది భావించారు. కానీ, తెలంగాణలో 4ఫెలోషిప్‌లకూ కలిపి 58 మంది మాత్రమే ఎంపికయ్యారు. ఓబీసీ నేషనల్ ఫెలోషిప్‌నకు తెలంగాణ విద్యార్థులు కేవలం 28 మంది మాత్రమే ఎంపికయ్యారు. ఏపీలోని యూనివర్సిటీలకూ ఇటువంటి అన్యాయమే జరిగింది.

ప్రత్యేక ఫెలోషిప్‌లోనూ..

దివ్యాంగ విద్యార్థులకు అందజేసే రాజీవ్ గాంధీ నేషనల్ ఫెలోషిప్‌లు ఉస్మానియా వర్సిటీలో 8 మందికి, కాకతీయ వర్సిటీలో నలుగురికి మాత్రమే వచ్చాయి. మొత్తం నాలుగు రకాల ఫెలోషిప్‌లు తెలంగాణకు 58 రాగా.. వాటిలో ఉస్మానియా వర్సిటీలోనే 31 మంది ఎంపికయ్యారు.

ఫెలోషిప్‌లు రాష్ట్రాలకు ఇలా

రాష్ట్రం	కేటాయింపులు
తెలంగాణ	28
ఆంధ్రప్రదేశ్	46
మహారాష్ట్ర	74
తమిళనాడు	85
ఉత్తరప్రదేశ్	154
అసోం	66
బిహార్	70
గుజరాత్	47
కర్ణాటక	50
మధ్యప్రదేశ్	56
రాజస్థాన్	50

ఓయూను విస్మరించారు..

ఫెలోషిప్‌ల మంజూరులో ఉత్తరాది, ద్రావిడ రాష్ట్రాలకు అధిక ప్రాధాన్యమిచ్చి తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు కేంద్రం తీవ్ర అన్యాయం చేసింది. వందేళ్ల చరిత్ర గల ఉస్మానియాను విస్మరించింది. దీనిపై సీఎం, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించాలి. కేంద్రం తీరుపై ఆర్ట్స్ కాలేజీ ఎదుట నిరసన చేపడతాం. ఈనెల 30న ఉస్మానియాలో మహాధర్నా నిర్వహిస్తాం.

- చెనగాని దయాకర్,
ఓయూ విద్యార్థి, నిరుద్యోగ ఫ్రంట్ చైర్మన్

విదేశీ విద్యపై అమ్మాయిల మక్కువ!

- ఏటా పెరుగుతున్న విద్యార్థినుల సంఖ్య
- 'బీసీ' శాఖ నుంచి ఏకంగా 302 మంది
- ప్రభుత్వ ఆర్థిక సహకారంతో ముందడుగు

హైదరాబాద్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విదేశీ విద్యా నిధి పథకాలను ఉపయోగించుకునే అమ్మాయిల సంఖ్య ఏటా పెరుగుతోంది. విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థుల కోసం వివిధ సంక్షేమ శాఖల తరఫున ప్రభుత్వం రూ.20లక్షల మేర ఆర్థిక సాయం చేస్తోంది. తొలుత ఈ పథకాలను ఉపయోగించుకొనే అమ్మాయిల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, మూడేళ్లుగా ఆ సంఖ్య ఏటా పెరుగుతోంది. ప్రధానంగా బీసీ సంక్షేమశాఖలో మహాత్మ జ్యోతిబా పూలే బీసీ ఓవర్‌సీస్ విద్యా నిధి పథకం కింద విదేశాలకు వెళ్తోన్న అమ్మాయిల సంఖ్య బాగా పెరిగింది. గత ఏడాది ఏకంగా 111 మంది విద్యార్థినులు ఈ పథకం కింద ఆర్థిక సాయం పొందారు. ఇక, ఎస్సీ సంక్షేమ శాఖ తరఫున బీఆర్ అంబేడ్కర్ ఓవర్‌సీస్ పథకాన్ని వినియోగించుకుని తొలినాళ్లలో 15 మంది అమ్మాయిలు విదేశాలకు వెళ్తే తాజాగా ఆ సంఖ్య 26కు పెరిగింది. ఎస్టీ సంక్షేమ శాఖలో మాత్రం విదేశాలకు వెళ్లే వారి సంఖ్య తక్కువగానే ఉంటోంది. మొత్తంగా బీసీ సంక్షేమ శాఖ నుంచి మూడేళ్లలో 302 మంది, ఎస్సీల్లో 151 మంది, ఎస్టీల్లో 8 మంది అమ్మాయిలు విదేశాలకు వెళ్లారు. మరోవైపు విదేశాల్లో విద్య కోసం వెళ్తున్న వారిలో ఎక్కువ మంది అమెరికాను ఎంచుకుంటున్నారు. మిగతా దేశాలను రెండో చాయిస్‌గా ఎంచుకుంటున్నారు. ఐదేళ్లలో ఎస్సీ సంక్షేమ శాఖ తరఫున అమెరికాకు 347 మంది విద్యార్థులు వెళ్లగా, వారిలో 81 మంది అమ్మాయిలు ఉన్నారు.

ప్రేరణ పొందుతున్నారు

బీఆర్ అంబేడ్కర్ ఓవర్‌సీస్ పథకాన్ని ఉపయోగించుకొని విదేశాలకు వెళ్లే అమ్మాయిల సంఖ్య ఏటా పెరుగుతోంది. మరింతగా ప్రోత్సహించేందుకు కాలేజీల్లోనే డిగ్రీ చివరి ఏడాది చదువుతోన్న వారికి అవగాహన కల్పిస్తున్నాం. విదేశాలకు వెళ్లిన తరువాత ఫాలో అప్ చేస్తున్నాం. వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నాం. ఒకరిని చూసి మరొకరు ప్రేరణ పొందుతున్నారు.

- కరుణాకర్, ఎస్సీ సంక్షేమశాఖ డైరెక్టర్

సంవత్సరం	మొత్తం విద్యార్థులు	అమ్మాయిలు
ఎస్సీ సంక్షేమ శాఖ పరిధిలో		
2013-14	49	15
2014-15	79	18
2015-16	162	36
2016-17	93	31
2017-18	73	25
2018-19	95	26
బీసీ సంక్షేమ శాఖ పరిధిలో		
2016	196	92
2017	459	99
2018	322	111
ఎస్టీ సంక్షేమ శాఖ పరిధిలో		
2014-15	21	3
2015-16	23	1
2016-17	26	1
2017-18	17	1
2018-19	10	2

నాలుగేళ్ల చిన్నారిని బలిగొన్న 'మాంజా'

న్యూఢిల్లీ, ఆగస్టు 25: న్యూఢిల్లీలో దారుణం జరిగింది. గాజుతో కూడిన మాంజా దారం తాకి గొంతు తెగడంతో నాలుగేళ్ల చిన్నారి ఇషిక మృతిచెందింది. శనివారం పాప తల్లిదండ్రులతో బైక్‌పై వెళ్తుండగా ఓ గాలిపటానికి చెందిన మాంజా దారం తాకి బైక్ ముందుభాగంలో కూర్చున్న ఇషిక గొంతు తెగి తీవ్ర రక్తస్రావమైంది. తల్లిదండ్రులు వెంటనే ఆస్పత్రిలో చేర్పించినప్పటికీ, అప్పటికే ఆమె మృతిచెందిందని వైద్యులు చెప్పారు.

ఏడో తరగతి బాలికపై టీచర్ రేప్

- చిన్నారికి గర్భం.. కేరళలో ఘటన

మలప్పురం, ఆగస్టు 25: కేరళలో ఘోరం జరిగింది. ఏడో తరగతి బాలిక (12)పై అదే స్కూల్లో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడు (30) రెండు నెలలుగా అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇటీవల బాలికకు ఒంట్లో నలతగా ఉండటంతో ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్ష చేసిన వైద్యులు.. బాలిక గర్భంతో ఉన్నట్లు చెప్పారు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు వెళ్లింది. బాలికను ప్రశ్నించగా ఉపాధ్యాయుడు తన పట్ల చేసిన ఘోరాన్ని వెల్లడించింది. సదరు ఉపాధ్యాయుడు పరారీలో ఉన్నాడు.

తెగిన కాళ్లనే దిండుగా పెట్టి..

- హరియాణాలో వైద్యుల నిర్వాకం

చండీగఢ్, ఆగస్టు 25: హరియాణాలో దారుణం చోటుచేసుకుంది. రోగికి ప్రేమను, ధైర్యాన్ని పంచాల్సిన వైద్యులే కనికరం లేని రాక్షసుల్లా ప్రవర్తించారు.. రైలు ప్రమాదంలో రెండుకాళ్లూ కోల్పోయి తమ వద్దకు వచ్చిన ప్రదీప్‌శర్మ(42) అనే వ్యక్తితో ఫరీదాబాద్ జిల్లా సివిల్ ఆస్పత్రి సిబ్బంది, వైద్యులు అమానుషంగా వ్యవహరించారు. తెగిన కాళ్లనే స్ట్రెచర్‌పై దిండుగా పెట్టి, వాటిపైనే ఆయనను పడుకోబెట్టి శస్త్రచికిత్స గదికి తరలించారు. అక్కడే ఉన్న కొందరు ఈ హృదయవిదారక ఘట్టాన్ని ఫొటో తీసి సోషల్‌మీడియాలో షేర్ చేయడంతో విషయం వెలుగుచూసింది. ప్రదీప్ ఇంటి నుంచి కంపెనీకి వెళ్లేందుకు రైల్వేట్రాక్ దాటుతుండగా.. పట్టాల మధ్య ఆయన కాలు ఇరుక్కుపోయింది. రైలు వేగంగా వచ్చి ఢీకొనడంతో ప్రదీప్ రెండుకాళ్లు తెగిపోయాయి.

చెవులు పట్టుకొని దగ్గాడని వ్యక్తి దారుణ హత్య

- యాదాద్రి భువనగిరి జిల్లాలో దారుణం

యాదాద్రి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఆ దంపతుల మూఢనమ్మకం, అనుమానం రెండూ కలిసి ఓ వ్యక్తి ప్రాణాన్ని బలిగొన్నాయి. తన భార్యకు చేతబడి చేశాడన్న అనుమానంతో ఓ వ్యక్తిని దారుణంగా చంపేశాడు. అత్యంత కిరాతకంగా అతని చెవులను కోసి ఇంటికి తీసుకురాబోయాడు. ఈ క్రమంలోనే పోలీసులకు చిక్కాడు. యాదాద్రి జిల్లా వలిగొండ మండలానికి చెందిన బోయిని శంకరయ్య మౌలాలీలో చికెన్ సెంటర్ నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇటీవల తమ బంధువు చనిపోతే అంత్యక్రియల కోసం శంకరయ్య దంపతులు వారి స్వగ్రామం సంగెం వెళ్లారు. అక్కడ అదే పేరుతో ఉన్న మరో వ్యక్తి శంకరయ్య భార్య చెవులు పట్టుకొని దగ్గాడు. అప్పటి నుంచి ఆమె తన చెవులను పట్టుకొని వింతగా ప్రవర్తిస్తోంది. కడుపులో నొప్పి అంటూ బాధపడుతోంది. చెవులు పట్టుకొన్న వ్యక్తే తన భార్యకు చేతబడి చేశాడని శంకరయ్య భావించాడు. ఆ వ్యక్తిని హత్యచేసి అతడి చెవులను తన భార్యకు చూపిస్తే ఆమెకు నయమవుతుందని నమ్మాడు. తన చికెన్ సెంటర్‌లో పనిచేసే సాయికిరణ్, తమ్ముడు ప్రభాకర్, బాబాయ్ యాదయ్యతో కలిసి ఈ నెల 23న ఆ వ్యక్తిని వెంబడించి గొంతు కోసి దారుణంగా హత్య చేశారు. అనంతరం శంకరయ్య ఆ వ్యక్తి చెవులను నరికేశాడు. వాటిని తన భార్యకు చూపించడానికి ఆదివారం ఇంటికి తీసుకువస్తుండగా వలిగొండ పోలీసులు పట్టుకున్నారు.

కారు గెలుచుకున్నారంటూ.. 16.33 లక్షలకు టోకరా

కూసుమంచి, ఆగస్టు 25: లక్కీ డ్రాలో కారు గెలుచుకున్నారంటూ ఖమ్మం జిల్లాకు చెందిన ఓ వ్యాపారిని సైబర్ నేరగాళ్లు నిలువునా ముంచేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కూసుమంచి మండలం ఈశ్వరమాధారం గ్రామానికి చెందిన చందా అంజయ్యకు రెండు నెలల క్రితం ఓ కంపెనీ నుంచి రిజిస్టర్ పోస్టు వచ్చింది. అందులో ఉన్న కార్డును స్ర్కాచ్ చేయగా.. మహీంద్రా కారు గెలుపొందినట్లు కనిపించింది. అందులో సూచించిన నంబర్లకు ఫోన్ చేసిన అంజయ్యకు.. "మీరు కారును గెలుచుకున్నారు.. కంగ్రాట్స్" అనే అభినందన వినిపించింది. తాత్కాలిక రిజిస్ట్రేషన్ నంబరు కోసం రూ. 25,600 చెల్లించాలంటూ సైబర్ నేరగాళ్లు డిమాండ్ చేయగా.. అంజయ్య యూపీఐ ద్వారా ఆ మొత్తాన్ని వారి ఖాతాకు బదిలీ చేశారు. ఆ తర్వాత.. ట్రాన్స్‌పోర్టు కోసం రూ. 64,500, కారును తీసుకువస్తున్న కంటైనర్ భువనేశ్వర్ వద్ద ప్రమాదానికి గురైందంటూ రూ. 51,200.. పలు చార్జీల పేరుతో మొత్తం రూ. 16.33 లక్షలు వసూలు చేశారు. చివరకు బాధితుడు తాను మోసపోయానని గుర్తించి, కూసుమంచి పోలీసులను ఆశ్రయించారు.

'కాఫీడే' సిద్ధార్థ తండ్రి మృతి

బెంగళూరు, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): ఆర్థిక సమస్యల కారణంగా.. గత నెల 29న ఆత్మహత్యకు పాల్పడిన కేఫ్ కాఫీడే వ్యవస్థాపకుడు వీజీ సిద్ధార్థ కుటుంబంలో మరో విషాదం చోటుచేసుకుంది. సిద్ధార్థ తండ్రి గంగయ్య హెగ్డే(94) ఆదివారం మృతి చెందారు. మైసూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వయోభారం, ఆరోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న ఆయన కొంత కాలంగా కోమాలో ఉన్నారు. సిద్ధార్థ మృతి చెందక ముందు నటంచే గంగయ్య కోమాలో ఉన్నారు. చివరికి కుమారుడు మృతి చెందిన విషయం కూడా ఆయనకు తెలియదు. తన ఆత్మహత్యకు ముందు సిద్ధార్థ మైసూరు ఆసుపత్రిలో తండ్రిని పరామర్శించి వెళ్లారు.

ఇక అన్నిచోట్లా మట్టికప్పుల్లో టీ



న్యూఢిల్లీ, ఆగస్టు 25: దేశవ్యాప్తంగా రైల్వేస్టేషన్లు, ఎయిర్‌పోర్టులు, బస్ డిపోల్లోని స్టాళ్లు, షాపింగ్ మాళ్లలో ఇకపై మట్టికప్పుల్లో(ఖులాడ్) చాయ్‌ని ఆస్వాదించే రోజులు వచ్చే అవకాశం ఉంది. కేంద్ర రవాణా మంత్రి నితిన్‌గడ్కరీ ఈ మేరకు రైల్వే మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ రాశారు. ప్రస్తుతం వారాణసీ, రాయ్‌బరేలీలోని రైల్వేస్టేషన్లల్లనే మట్టి కప్పులు, గ్లాసులు, ప్లేట్లు వాడుతున్నారు. ఇకపై వంద రైల్వేస్టేషన్లలో ఖులాడ్‌లను వాడాలని గడ్కరీ తన లేఖలో కోరారు.

YES BANK

రిజిస్టర్డు మరియు కార్పొరేట్ కార్యాలయం:
యస్ బ్యాంక్ టవర్, ఐఎఫ్‌సి 2, 15వ అంతస్తు, సేనాపతి బాపట్ మార్గ్, ఎల్ఫిన్‌స్టోన్ (వెస్ట్), ముంబయి-400 013, ఇండియా. వెబ్‌సైట్: www.yesbank.in
టెలిఫోన్: +91 (22) 3366 9000, ఫ్యాక్స్: +91 (22) 2421 4500
ఈమెయిల్: harihar.mohanty@yesbank.in/sai.varuns@yesbank.in సిఐఎన్: L65190MH2003PLC143249

ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) నిబంధనలు, 2002లోని నిబంధన 8తో కలిపి చదవవలసిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సర్ఫాసీ) చట్టం, 2002 అమలు కింద స్థిరాస్తుల విక్రయం కోసం ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీతకు మరియు గ్యారంటారుకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, యస్ బ్యాంక్ లిమిటెడ్‌కి ("సెక్యూర్డ్ క్రెడిటార్") చార్జ్ చేసిన ఈ కింద వివరించిన స్థిరాస్తులను, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) నిబంధనలు, 2002లోని నిబంధన 4తో కలిపి చదవవలసిన సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి మే 27 నుంచి మే 29, 2019 వరకు స్వాధీనం చేసుకున్నవి, "ఎక్కడ ఉన్నది అక్కడ", "ఏది ఉంటే అది" మరియు "నో రికోర్స్" ప్రాతిపదికన జులై 31, 2019 నాటికి సంగాజ్ కంటెయినర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ("రుణగ్రహీత మరియు హైపోథికేటర్"), శ్రీ విజయ్ కుమార్ సంఘ్వీ ("గ్యారంటార్ నం. 1), శ్రీ. రమేష్ చంద్ర సంఘ్వీ ("గ్యారంటార్ నం. 2"), శ్రీ పి.ఎన్. రాంబాబు ("గ్యారంటార్ నం. 3") మరియు మిస్ పి. సుష్మిత ("గ్యారంటార్ నం. 4") నుంచి సెక్యూర్డ్ క్రెడిటార్‌కి బకాయివున్న రూ. 62,12,469.37 (అరవై రెండు లక్షల పన్నెండు వేల నాలుగు వందల అరవై తొమ్మిది రూపాయల ముప్పై ఏడు పైసలు మాత్రమే) మొత్తాన్ని ఆగస్టు 1, 2019 నుంచి అయ్యే తదుపరి వడ్డీలు, వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో కలిపి రికవర్ చేసేందుకు ఈ-వేలం ద్వారా 27 సెప్టెంబరు, 2019న విక్రయించడం జరుగుతుంది. ఆస్తుల వర్ణన, రిజర్వు ధర (దీని కంటే తక్కువ ధరకు ఆస్తులు విక్రయించబడవు) మరియు ధరావతు సొమ్ము డిపాజిట్ గురించిన వివరాలు ఈ కింద పేర్కొన్న పట్టికలో మరింత నిర్దిష్టంగా తెలియజేయబడ్డాయి:

రుణగ్రహీత/హైపోథికేటర్/ గ్యారంటార్/డైరెక్టర్(ల) పేరు	స్థిరాస్తుల వర్ణన	రిజర్వు ధర (రూపాయల్లో)	ధరావతు సొమ్ము (రిజర్వు ధరలో 10%)	ఆస్తుల పరిశీలన	ఆన్‌లైన్ దరఖాస్తు/ఇఎండి/ కెవైసి డాక్యుమెంట్లు సమర్పించడానికి ఆఖరి తేదీ	బిడ్/ ఇఎండి మరియు ఇతర కెవైసి డాక్యుమెంట్లు సమర్పించవలసిన చిరునామా	ఈ-వేలం తేదీ, మరియు సమయం	బిడ్ మల్టిప్లైయర్
(1) సంగాజ్ కంటెయినర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ("రుణగ్రహీత మరియు హైపోథికేటర్") (2) విజయ్ కుమార్ సంఘ్వీ ("డైరెక్టర్/గ్యారంటార్") (3) రమేష్ చంద్ర సంఘ్వీ ("డైరెక్టర్/గ్యారంటార్") (4) సుష్మిత పొడుగు (డైరెక్టర్/గ్యారంటార్) (5) నాగ రాంబాబు పొడుగు (గ్యారంటార్)	రుణగ్రహీతకు చెందిన ప్లాంట్ మరియు మెషినరీ ఉన్న చిరునామా ఐడిఎ, జీడిమెట్ల, హైదరాబాద్ (ప్లాంట్ మరియు మెషినరీ యొక్క సవివరమైన వర్ణన కోసం దయచేసి వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net కి లాగాన్ అవ్వండి).	రూ. 78,00,000 (డెబ్బై ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 7,80,000 (ఏడు లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే)	సెప్టెంబరు 4, 2019 నుంచి సెప్టెంబరు 10, 2019 వరకు వారంలో మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల లోపు.	సెప్టెంబరు 26, 2019 సాయంత్రం 5.00 గంటల లోపు	శ్రీ హరిహర్ మొహంతీ, (అధీకృత అధికారి) యస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, మయాంక్ టవర్స్, రాజ్ భవన్ రోడ్డు, సోమాజీగూడ, హైదరాబాద్-82.	సెప్టెంబరు 27, 2019న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు. ఒకవేళ బిడ్స్‌ని ఆఖరి నిమిషంలో సమర్పిస్తే 5 నిమిషాల పాటు ఆటోమేటిక్‌గా పొడిగించబడుతుంది.	రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు)

విక్రయం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, దయచేసి వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net కి లాగాన్ అవ్వండి.

ఈ-వేలం రూపంలో స్థిరాస్తుల విక్రయం యొక్క నియమ నిబంధనలు:

- ఎ-801, వాల్ స్ట్రీట్ 2, ఓరియంట్ క్లబ్ ఎదురుగా, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహమ్మదాబాద్380006; టోల్ ఫ్రీ నం.: 18001035342 చిరునామాలో కార్యాలయం గల వైబిఎల్ యొక్క ఆమోదించిన సర్వీసు ప్రొవైడర్, మెస్సర్స్ ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్‌చే వెబ్ పోర్టల్ https://sarfaesi.auctiontiger.net ద్వారా వేలం విక్రయం ఆన్‌లైన్ వేలం/బిడ్డింగ్ అవుతుంది. పేరు మరియు సంప్రదింపు సభ్యులు: జనార్దన్ రెడ్డి (హైదరాబాద్), హెల్ప్ లైన్ నంబర్లు +917989449311 హెల్ప్‌లైన్ ఈ-మెయిల్ ఐడి: telangana@auctiontiger.net
- బిడ్స్ సమర్పించడానికి మరియు ఈ-వేలం విక్రయ ప్రక్రియలో పాల్గొనడానికి ముందు బిడ్ ఫారాలు, టెండర్ డాక్యుమెంటు, విక్రయం యొక్క సవివరమైన నియమ నిబంధనలను చదవవలసిందిగా బిడ్డర్‌లకు సలహా ఇవ్వడమైనది.
- బిడ్స్‌ని సంపూర్ణంగా నింపిన సంబంధిత వివరాలతో పాటు నిర్దిష్ట ఫార్మాట్(ల)లో ఆన్‌లైన్‌లో మాత్రమే సమర్పించాలి. ఏదైనా ఇతర ఫార్మాట్‌లో సమర్పించిన బిడ్‌లను/అసంపూర్ణ బిడ్‌లను తిరస్కరించడం జరుగుతుంది.
- జతచేసిన విక్రయ నోటీసులో వివరించిన ప్రతి ఆస్తిపై పేర్కొన్న ధరావతు సొమ్మును (ఇఎండి) ఆన్‌లైన్‌లో బిడ్స్‌ని సమర్పించడానికి ముందు ఈ కింది అకౌంట్‌కి ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ఈ కింది అకౌంట్‌కి క్రెడిట్ చేయాలి:-

విశిష్టతలు	వివరాలు
బ్రాంక్ మరియు బ్రాంచి పేరు	యస్ బ్యాంక్ లిమిటెడ్, నుంగంబాక్కం బ్రాంచి
లబ్ధిధారుని పేరు	WBCAD CHE REPAYMENT
అకౌంట్ నంబరు	000589900000267
ఐఎఫ్ఎస్‌సి కోడ్	YESB0000005

- ఎ.ఓ నిర్ణయించిన రిజర్వు ధర కంటే తక్కువ ధరకు ఆస్తి విక్రయించబడదు. రిజర్వు ధర కంటే తక్కువ ధర కోట్ చేస్తే తిరస్కరించబడుతుంది మరియు చెల్లించిన ఇఎండి జప్తు చేయబడుతుంది.
- విజయవంతమైన బిడ్డర్ కొనుగోలు మొత్తంలో 25% మొత్తాన్ని (అప్పటికే చెల్లించిన ధరావతు సొమ్ముతో సహా) ఈ-వేలం ప్రక్రియ ముగిసిన 48 గంటల లోపు చెల్లించాలి. కొనుగోలు ధర యొక్క మిగతా 75% మొత్తాన్ని విక్రయాన్ని బ్యాంకు ఖరారు చేసిన 15 రోజుల లోపు లేదా ఎ.ఓ తన విశేషాధికారం మేరకు రాతపూర్వకంగా అంగీకరించి పొడిగించిన గడువు లోపు చెల్లించాలి. ఇలా చెల్లించడంలో విఫలమైన పక్షంలో, కొనుగోలుదారు అప్పటికే చెల్లించిన/జమచేసిన మొత్తాన్ని బ్యాంకు జప్తుచేస్తుంది.
- బిడ్‌లో సఫలంకాని బిడ్డర్ యొక్క ధరావతు సొమ్ము (ఇఎండి) ఈ-వేలం ప్రక్రియ ముగిసిన తేదీ నుంచి 3 పని దినాల లోపు తిరిగివ్వబడుతుంది.
- విక్రయం బ్యాంకు ధృవీకరణకు లోబడి ఉంటుంది. బ్యాంకుకు బాకీ ఉన్న పూర్తి మొత్తాన్ని రుణగ్రహీత/గ్యారంటారు కనుక ఈ-వేలం తేదీ మరియు సమయం లోపు చెల్లిస్తే, విక్రయం చేయబడదు.
- ఎ.ఓకి బాగా తెలిసిన మరియు సమాచారం మేరకు, పైన తెలియజేసిన ఆస్తిపై ఇతర రుణ భారాలు లేవు, కాకపోతే, ఈ విషయంలో తగు జాగ్రత్తతో వ్యవహరించవలసిందిగా టెండర్లు సమర్పించిన వారికి సలహా ఇవ్వడమైనది. పైన తెలియజేసిన తనఖాపెట్టిన ఆస్తికి సంబంధించినంత వరకు ప్రభుత్వానికి లేదా మరెవ్వరికైనా చెల్లించవలసిన ఏదైనా చార్జ్, లీన్, ఎన్‌కంబ్రెన్స్‌లు, ప్రాపర్టీ ట్యాక్స్ లేదా ఇతర బకాయిలకు ఎ.ఓని బాధ్యులుగా చేయకూడదు.
- ఏదైనా టెండర్‌ని/టెండర్‌లను (ఏదో ఒక ఆస్తిని) తిరస్కరించడానికి లేదా కారణాలు ఇవ్వకుండానే ఈ-వేలాన్ని రద్దుచేయడానికి కూడా ఎ.ఓకి హక్కుంది.
- విక్రయ నిబంధనలను అనువర్తించిన మీదట, కొనుగోలుదారుని పేరుతో విక్రయ సర్టిఫికెట్‌ని ఎ.ఓ జారీచేస్తారు. స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలు, కన్వేయన్స్, వ్యాట్, టిడిఎస్ తదితర వాటికి సంబంధించిన ఖర్చులన్నిటినీ కొనుగోలుదారు భరించవలెను.
- సర్ఫాసీ చట్టం/నిబంధనలు 2002లో పొందుపరిచిన షరతులకు మరియు పైన తెలియజేసిన షరతులకు విక్రయం లోబడి ఉంటుంది.

ఆస్తులను పరిశీలించడంతో సహా వేలంపై మరింత సమాచారం కోసం, ఆసక్తి గల టెండరర్‌లు శ్రీ హరిహర్ మొహంతీని +91-40-46730299లో లేదా శ్రీ సాయి వరుణ్ ఎస్. ని +91-9573087777ని బ్యాంకు కార్యాలయం 3వ అంతస్తు, మయాంక్ టవర్స్, రాజ్ భవన్ రోడ్డు, సోమాజీగూడ, హైదరాబాద్-82 చిరునామాలో సంప్రదించాలి లేదా మరిన్ని నియమ నిబంధనల కోసం https://sarfaesi.auctiontiger.net సందర్శించండి.

సంతకం చేసినవారు/-
(అధీకృత అధికారి)
యస్ బ్యాంక్ లిమిటెడ్

స్థలం: హైదరాబాద్
తేదీ: ఆగస్టు 26, 2019